ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/వేములవాడ:** వేములవాడ రూరల్ మండలం ఎదురుగుట్ల గ్రామంలోని శ్రీ వెంటేశ్వర స్వామి దేవలయంలో శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో తెలంగణ రాష్ట్ర ప్రభుత్వవిప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీని వాస్ పాల్గోన్నారు. ప్రభుత్వ విప్ కు పూర్ణకుంభంతో బాజా భజంత్రి లతో కమీటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించి ప్రతేక పూజలు నిర్వహించారు. అయన మాట్లాడుతూ. కోన్ని సంవత్సరాలుగా ఇక్కడికి వచ్చి స్వామి వారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆలయం మన ప్రాంతంలో ఉండటం మనకు ఎంతో పూణ్యఫలం అన్నారు.

# సింగరేణి, జెన్‌కో స్థలాల్లో ఇండ్లుకు పట్టాలివ్వాలి



**ప్రజాపక్షం/గోదావరిఖని:** ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు లేని వారికి ఏ విధంగా గృహాలు మంజూరు చేస్తు న్నారో అదేవిధంగా గోదావరిఖని ప్రాంతంలో సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న సుమారు 7 వేల మందికి, రామగుండం పట్టణంలో జెన్‌కో స్థలంలో ఇండ్లు నిర్మించు కున్న సుమారు 1,500 మందికి శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేసి స్థలాలను క్రమబద్ధీకరించాలని, ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రె డ్డిని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ కోరారు. ఆది వారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగ ర్‌లో జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి కార్యచరణ ప్రణాళిక సమీక్ష సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ పాల్గొని మాట్లాడారు. గతంలో దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి పాలనలో సింగరేణి స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్న వారికి ఇంటి పట్టాలు మంజూరు చేసి స్థలాలను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. ఇంకా మిగిలి ఉన్న వారికి ప్రస్తుతం ఇవ్వాలన్నారు. అదేవిధంగా రామగుండం ప్రాంతంలో సింగరేణికి సంబంధించిన సుమారు 100 ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు గుర్తించా మని, ఈ స్థలంలో నిరుపేదలకు ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రానికి నీరు అందిస్తున్న శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా రామ గుండం నియోజకవర్గంలోని 17 వేల ఎకరాల సాగు భూములకు నీరు ఇవ్వాలని, ఇందుకు సంబంధించిన ఎత్తి పోతల పథకం పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. పాలకుర్తి ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేయాలని కోరారు. పై విషయాలపై ఇప్పటికే ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో సీఎం, డిప్యూటి సీఎంల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. సమీక్షలో ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్, భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కార వేణుగోపాలరావు, ఎమ్మెల్సీలు టి.జీవన్‌రెడ్డి, ఎల్.రమణ, ఎమ్మెల్యేలు చింత కుంట విజయరమణారావు, సంజయ్‌కుమార్, గంగుల కమలాకర్, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహ ఏర్పాటు సన్నాహక సభ

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో గద్దర్ గలం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీం నగర్ జిల్లాలో ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటు కోసం సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కార్యక్రమంలో గద్దర్ గలం ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గజ్జెల స్వామి మాట్లాడుతూ గద్దర్ విగ్రహ ఆవిష్క రణ మహోత్సవానికి ప్రతి ఒక్కరూ వేలాది సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయా లని కోరారు. అంతేకాకుండా ప్రజల్లో గద్దర్ అన్న మాట పాట బాట మరువలేనిది చిరస్థా యిలో ఎంతోమందికి ఆదర్శవంతమైనది అని కొనియాడుతూ ఉమ్మడి జిల్లా విగ్రహ ఏర్పాటు తర్వాత జగిత్యాల జిల్లాలో కూడా ఏర్పాటు చేసే దిశగా దిశ నిర్దేశం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్దర్ గళం ఫౌండేషన్ జగిత్యాల జిల్లా కన్వీనర్‌గా ఈదుల లక్ష్మణ్ కుమార్‌ను మరియు కో కన్వీనర్ గా వనతడుపుల అంజయ్యను నియ మించడం జరిగింది. దానితో పాటు త్వరలో అన్ని మండలాల కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, ఉద్యమ కారులు, భూక్య గంగాధర్ నాయక్ ఎస్వీ మల్లిక్ తేజ జవ్వాజి శంకర్ పంచరి ప్రవీణ్ మారంపల్లి లక్ష్మణ్ నక్క విజయ్ బాలె శంకర్ కొండ్ర జగన్ మల్యాల సతీష్ కుమార్ నలువాల రాము డప్పు స్వామి మహిళా కన్వీ నర్ వనిత మానస గంగాధర నరేష్ రవీందర్ క్రాంతి నారాయణ కవులు కళాకారులు ఉద్య మకారులు, నాయకులు పాల్గొన్నారు.



# వివేకానంద ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/కరీంనగర్‌ప్రతినిధి:** వివేకానందుడి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అదనపు కలె క్టర్ ప్రఫుల్ దేశాయ్ (స్థానిక సంస్థలు) అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివేకానందుడి జయంతి పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం నిర్వహిం చారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, ఇంచార్జి డిఆర్‌వో పవన్ కుమార్, కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు, యువజన క్రీడల శాఖ అధికారి శ్రీనివాస్, డిఆర్డీవో శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులను, యువజన సంఘం సభ్యులు వివేకానందుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. వివేకానందుడు చిన్న వయస్సులోనే ఆధ్యాత్మిక బాట పట్టి సమాజానికి ఎంతో సేవ చేశాడని అన్నారు. స్వామివివేకానందుడి బోధనలు ఆదర్శంగా తీసుకుని యువత నైపుణ్యాలు పెంచుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహిత ఎ. కిరణ్ కుమార్, యువజన సంఘం సభ్యులు, వివిధ శాఖల అధికా రులు పాల్గొన్నారు.

# పొన్నం శిష్యుడికి జిల్లా ఆర్‌టివి అధికార బాధ్యతలు

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని 15 సంవత్సరాల నుండి ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కీలక బాద్యతలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌ఫోర్ట్ అధారిటి మెంబర్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. 2008లో తన గురువు పొన్నం ప్రభాకర్ ఆశీర్వాదంతో ఎన్ఎస్ యూఐ లో తన రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన పడాల రాహుల్, అంచెలంచెలుగా ఎదుగుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో అటు రాష్ట్రం కోసం ఇటు ఎన్ఎస్‌యూఐ లో ఉంటూ విద్యార్థుల సమస్యల పై పోరాటం చేస్తూ 2014లో ఎన్ఎస్‌యూఐ ఉమ్మడి



కరీంనగర్ జిల్లా ఉపాధ్యాక్షునిగా అనేక విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటం చేశారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా ఇంచార్జీ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటి చైర్మన్ శివసేనా రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జీ వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా సంజీవ్

**ప్రజాపక్షం/మాక్లూర్:** మాక్లూర్ మండలంలోని బోర్గం (కె) గ్రామంలోగల ఎల్ ఎంజి గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మండల యాదవ సంఘం నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా సంజీవ్, గౌరవ అధ్యక్షులుగా మెడిద గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా బొల్లి రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా ఊరడి మల్లేశ్, సలహాదారులుగా గోవురి ఒడ్డెన్న, నరసయ్య, కోశాధికారిగా అర్జి నగేష్‌లను ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల యువ అధ్యక్షులుగా ఇదులాయి సుమన్, ప్రధాన కార్యదర్శిగా మముల్ల రవిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన నరేందర్‌గౌడ్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికంటి నరేందర్‌గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసారు. ఆదివారం హైదరాబాద్‌లోని మహేష్‌కుమార్‌గౌడ్ నివాసంలో కలిసి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్ నరేందర్‌గౌడ్‌కు స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నరేందర్‌గౌడ్ వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్, బింగి శుభం తదితరులున్నారు.

## మండల అధ్యక్షుడిగా భీమ జలపతి

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన భీమ జలపతిని గొల్లపల్లి మండల గోసేన అధ్యక్షుడిగా నియమిస్తూ జగిత్యాల జిల్లా గోసేన అధ్యక్షులు కట్ట శివ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జలపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని, గో సేన ప్రతిష్టకు నిరంతరం కృషి చేస్తానని గో సేన అభివృద్ధికి తోడ్పడుతానని అన్నారు. నాపైన నమ్మకంతో ఈ బాధ్యతను అప్పజెప్పిన జిల్లా అధ్యక్షులు కట్టశివకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గో సేన కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడిగా జక్కుల చంద్రయ్య



**ప్రజాపక్షం/బీర్‌పూర్:** శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ కళ్యాణ మండపంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల సమావేశం ఆదివారం నిర్వహించి కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు గర్షకుర్తి రమేష్, జిల్లా కన్వీనర్ చింతల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులను ఝార్ఖండ్ చత్తీస్‌ఘడ్ తరహాలో సమర యోధులుగా గుర్తించాలని రెండు వందల యాభై గజాల నివాస స్థలం హెల్త్ కార్డు బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అధ్యక్షులుగా జక్కుల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శిగా చల్ల లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా తొడుసం మలుకు, సహాయ కార్యదర్శిగా ఉయ్యాల కిషన్, కోశాధికారిగా గంగాధరి పూర్ణచందర్‌గౌడ్, కార్యదర్శిగా గొర్ల ప్రేంచంద్, సహాయ కార్యదర్శులుగా రవీంధర్, ప్రచార కార్యదర్శిగా గోడిసెల మురళి, సలహాదారులుగా రామచంద్రం శనిగారపు రవీంధర్, చిరునేని రవి, చిరునేని శ్రీనివాస్, నేరెళ్ల కృష్ణమూర్తి, అక్కినపెల్లి శ్రీనివాస్, చెక్‌పెల్లి సత్యనారాయణ, మామిడిపల్లి ధనుంజయ్ లనుఎన్నుకోవడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ముత్తారం:** మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శనివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ముత్తారం మండల అధ్యక్షులు అగ్గిమల్ల కొమురయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కాసిపేట మధునయ్య,ప్రధాన కార్యదర్శి రమగళ్ళ రాజ్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లోఅధ్యక్షులుగా మంథని కుమారస్వామి మాదిగ,ఉపాధ్యక్షులుగా తాండ్ర రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సుందిళ్ల శంకర్ కోశాధికారిగా మెంత్రి నరసయ్య ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు మంథని సతీష్, మంథని కుమార్, మంథని సమ్మయ్య, మేంత్రి ఓదెలు, ఏకు సమ్మయ్య, ఓనపాకల సమ్మయ్య, అక్కపాక శ్రీకాంత్, బూడిద చంద్రయ్య, బూడిద రాజబాపు,తాండ్ర ఓదెలు ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## అక్షర సూర్యుడు అలిశెట్టి ప్రభాకర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** కష్టజీవి కన్నీళ్లే ఆయన కలానికి సిరా చుక్కలు ..తను రాసిన కవితలు మర ఫిరంగులు ..అక్షర తూటాలతో అగ్గి పుట్టించినా ..అతి తక్కువ పదాలతో ఆకాశమంత భావ వ్యక్తీకరణ చేసినా ..అది తనకే చెల్లింది .సామాజిక రుగ్మతలపై ఆయన ప్రతి కవిత విప్లవ బాణాలు సంధించింది .ఆ సాహిత్య శేకరుడే అలిశెట్టి ప్రభాకర్ .జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో యువతకు మార్గదర్శి స్వామి వివేకానంద జయంతి,తెలంగాణ అక్షర సూర్యుడిగా గుర్తింపు పొందిన పొట్టి కవితల కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి ,వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి సంఘ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ.యువత స్వామి వివేకానందను స్ఫూరిగా తీసుకు ని ముందుకు సాగాలని ఆయన అన్నారు.సిటీ లైఫ్ పేరుతో ఆంధ్రజ్యోతిలో అలిశెట్టి ప్రభాకర్ రాసిన కవితల్లో" హైదరాబాదంతా పిండితే చిక్కని పాలు బంజారాహిల్స్'' అని శ్రమ దోపిడి రూపాన్ని బయటపెట్టాడు.కాచిగూడా కాచి వడబోస్తే నువ్వాక నీళ్ల టీ నారాయణగూడా నీ మీంచి నడిచిపోతే నువ్వాక దాల్ రోటీ బతకొచ్చిన కష్టజీవీ పట్నంలో నీకు నీవే పోటాపోటీ...అని కష్టజీవి కడుపు నింపేవేమిటో ఆయన వివరించాడని తెలిపారు. సహజ రుగ్మతలు రూపుమాపడానికి అతని అక్షరాలు దోహదం చేశాయని పేర్కొన్నారు .జననం, మరణం ఒకే రోజు కావడం అది మహానుభావులకి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన,ఆర్థిక కార్యదర్శి అందే లక్ష్మణ్,అంకం లింబాద్రి, సహాయ కార్యదర్శి అంకం లక్ష్మీనారాయణ, సలహాదారులు గూడూరు రాజన్న,సామల వీరస్వామి,చౌటపల్లి తిరుపతి,గుండేటి సత్యనారాయణ, అంకం గోవర్ధన్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఏనుగు రవిందర్‌రెడ్డి ఆదేశానుసారం క్యాంపు కార్యాలయంలో ఎంపి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలలో భాగంగా పార్టీ మండల అధ్యక్షుడు మంత్రి గణేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు అంబర్‌సింగ్, సొసైటీ డైరెక్టర్ బండి సాయిలు యాదవ్, నవీన్ రెడ్డి, నరేష్ రాథోడ్, ఖాదర్, నీలం రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం

**ప్రజాపక్షం/బాన్సువాడ:** బాన్సువాడ పట్టణంలోని రెడ్డి సంఘంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి అంటే సమ్యక్ క్రాంతి అని, సూర్యుడు నేటి నుండి మకర సంక్రమణం ఉత్తరాయణంలోకి ప్రవేశిస్తాడన్నారు. కార్యక్రమంలో కర్ణం రాములు,సత్యనారాయణ, క్రాంతి కుమార్, బాలరాజు, స్వయం సేవకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/పెద్దపెల్లి టౌన్:** పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో ఆదివారం రోజున పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరై ముందస్తు బోగి మంటలను వెలిగించి ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళా సోదరీమణులకు బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ముందస్తుగా బోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ గౌడ్, పట్టణ కౌన్సిలర్లు, సింగల్ విండో చైర్మన్లు, మహిళలు, పట్టణ యువతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే ముదిరాజులకు రాజ్యాధికారం

**ప్రజా పక్షం/గంభీరావుపేట:** ఐక్యత లోనే ముదిరాజులకు రాజ్యాధికారం సాధ్యంమవుతుందని పర్శ హన్మాడ్లు అన్నారు. మండలంలోని గజసింగరం లో ఆదివారం న నిర్వహించిన ముదిరాజ్ చైతన్య సభకు హజరై రాష్ట్ర నాయకులు పర్శ హన్మాడ్లు మాట్లాడుతూ. ముదిరాజ్ సంఘం జిల్లా ఎన్నికలలో ఎకతటిపై గెలిపించటం హర్షనీయం అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలల్లో ముదిరాజులు ఐక్యతగా ఉండి వార్డు మెంబర్ నుండి జడ్పిటిసి వరకు సత్తచాటాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటాకు కట్టుబడిగా ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లో కలపలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శత్రబోయిన లక్ష్మన్ రాయలింగు వేంకటయ్య నర్సయ్య శంకర్ అనందం దేవదస్ రమేష్ నారాయణ రమేష్ శంకర్ మహేష్ కోమరయ్య పాల్గోన్నారు.

## వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు మాజీ సర్పంచ్ పోతుపెద్ది ప్రభాకర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ బస్టాండ్ ఆవరణంలో ఉన్న మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి విగ్రహానికి సోదరుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి తోపాటు వారి బంధువులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కిషన్ రెడ్డి, రాజేష్ రెడ్డి తో పాటు బంధువుల ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువతకు ఆదర్శం వివేకానందుడు :టిజివిపి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:**యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా,పట్టణంలో ఆదివారం నాడు వివేకానంద 162వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది.నాయకులు మాట్లాడుతూ వివేకానందుని ప్రవచనాలు యువతరానికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ వాటిని పాటిస్తే జీవితం ప్రశాంతంగా తద్వారా సంఘంలో మంచి వ్యక్తిత్వం గల వాళ్లు గా నిలబడతారని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ పట్టణ కన్వీనర్ మంగళారాపు దీక్షిత్,హా రీష్, భరత్,మిథున్,నాగేష్,కృష్ణ హరిదాస్ టిజివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ..



**ప్రజాపక్షం/నేరడిగొండ:**నేరడిగొండ మండల కేంద్రానికి చెందిన గాజుల నరేందర్ తండ్రి గాజుల భూమన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.విశారదన్ మహారాజ్ ఆదివారం నరేందర్ కుటుంబ సభ్యులను పరామర్శిచరు.అనంతరం విశారదన్ మాహారాజ్ గాజుల భూమన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబసభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నరు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మ ణ్,జిల్లా అధ్యక్షుడు గణేస్ మాహారాజ్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్,జిల్లానాయకులు ,లక్ష్మ ణ్ పాల్గొన్నారు.

## వివేకానంద జయంతి వేడుకలు..

**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని మండల వ్యాప్తంగా స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలను ఆయా గ్రామాలలోని పెద్దలు నాయకులు యువకులు మహిళలు ఘనంగా నిర్వహించారు .అలాగే రాజురలోని వివేకానంద విగ్రహం వద్ద పూలమాలలు నివాళులు అర్పించారు. యువకులు మాట్లాడుతూ వివేకానంద యువకులకు స్ఫూర్తిదాయకమని సనాతన ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేసిన మహా అవధూత శ్రీరామకృష్ణ మఠ స్థాపకుడు యువతకు మార్గా నిర్దేశకుడు తత్తవేత్త అని తెలియజేస్తూ వివేకానంద జ్ఞానాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని వారి అడుగుజాడలో నడుచుకోవాలని మరిన్ని సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విడిసిచైర్మన్ ప్రవీణ్ కుమార్ మాజీ సర్పంచ్ ముత్త గౌడ్ వివేకానంద యూత్ సభ్యులు నాయకులు రమేష్ మాజీ ఎంపిటిసి నరసవ్వ పోతన్న గ్రామస్తులు పాల్గొన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ విజేతగా అంకత్‌పల్లి జట్టు




**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్:**రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద కప్ టోర్నమెంట్ శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో మొత్తం 52 జట్లు పాల్గొనగా కన్నెపల్లి వర్సెస్ అంకత్ పల్లి గ్రామ జట్లు ఫైనల్ కి చేరాయి. ఫైనల్ మ్యాచ్ కు రఘునాథ్ వెరబెల్లి ఆదివారం హాజరై ఇరు జట్ల క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి టాస్ వేసి ఫైనల్ మ్యాచ్ ప్రారంభించారు. ఇరు జట్లు మధ్య మ్యాచ్ హోరాహోరీగా సాగగా అంకత్ పల్లి జట్టు విజయం సాధించింది. పోటీల్లో గెలుపొందిన జట్టుకు నగదు రూ. 10 వేలతో పాటు విన్నర్ ట్రోఫీ అందించారు. రెండో బహుమతిగా కన్నెపల్లి జట్టుకు రూ.4 వేల నగదు తో పాటు రన్నర్ ట్రోఫీ అందించారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు క్రీడాస్ఫూర్తి తో ఆడినందుకు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది పోటీలు నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో జిల్లా యువత కోసం మరిన్ని క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు హరి గోపాల్, నాగిరెడ్డి హేమంత్ రెడ్డి, రజనీష్ జైన్, గుండా ప్రభాకర్, రమేష్ జైన్, బుద్దే లక్ష్మ ణ్, గురువయ్య, గోపతి రాజన్న, ఎనగందుల కృష్ణ మూర్తి, పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి సన్మానం



**ప్రజాపక్షం/ కాసిపేట :**కాసిపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చెట్టి శ్రీధర్ ను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం దేవపూర్ సల్పల వాగు రామాలయం, హనుమాన్ దేవాలయం వద్ద జరిగిన మున్నూరు కాపు సంఘం సర్వసభ్య సమావేశంలో ఇటీవల నూతనంగా కాసిపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నికైన చెట్టి శ్రీధర్‌ను మున్నూరు కాపు సంఘం నాయకులు సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ప్రజలకు ప్రభుత్వంకు వారధిగా నిలిచి ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్‌పిటిసి రైతు సత్తయ్య, సిద్ధం బాపు, సిద్ధం తిరుపతి, అగ్గు శ్రీనివాస్, భారతాని సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు తేండ్రం శ్యామ్, మండల అధ్యక్షుడు అగ్గి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్ము సతీష్, ఉపాధ్యక్షుడు ఉష్కమల్ల గోపాల్, మచ్చ అశోక్, కోశాధికారి చింతల భీమయ్య, కార్యదర్శి కాసు సురేందర్, ముఖ్య సలహాదారులు నారిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతిబింబం రంగవల్లులు..




**ప్రజాపక్షం/సోన్:**మహిళల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా ఉన్నత పాఠశాలలో మండల కాంగ్రెస్ నాయకడు అంబేకర్ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరా గాంధీ ముగ్గుల పోటీలను నిర్వహించారు.మహిళలు వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.అంబెకర్ ప్రసాద్ మాట్లాడుతూ ముగ్గులతో వాకిళ్లను అందంగా తీర్చడంలో మహిళలకు సాటి ఎవరు రారని,ముగ్గులు వేయడం ద్వారా మన సనాతన హిందూ ధర్మాన్ని,మన సంస్కృతిని భావితరాలకు అందించగలుగుతామని,మహిళల్లో సృజనాత్మకత పెంపొందించగలుగుతుందని,విద్యార్థుల్లో ఆకారాలు,ఆకృతులు,సౌష్టవం నేర్చుకుంటారని అన్నారు.ముఖ్య అతిథిగా నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ్ భీంరెడ్డి హాజరయ్యారు.వీరు మాట్లాడుతూ మహిళలు పోటీ తత్వాన్ని కలిగి ఉండాలన్నారు.మెదటి బహుమతి మహతికి 3000/ రెండవ బహుమతి పల్లి కొండ రాణి కి 2000/ మూడవ బహుమతి శ్రీనిజకు 1000/ ల నగదుతో పాటు మెమొంటోలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్ల మధుకర్ రెడ్డి,నిర్మల్ జల్లా ట్రస్మ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్,మొహినుద్దీన్,రాజ నరసింహారెడ్డి,ఒడ్నాల రాజేశ్వర్,మాజీ ఎంపిటిసి లింగన్న కాంతయ్య,హైమద్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ చక్రవర్తి శివాజీ మహారాజ్ నూతన విగ్రహావిష్కరణ



**ప్రజాపక్షం/లోకేశ్వరం** :లోకేశ్వరం మండలంలోని హద్గాం గ్రామంలో హిందూ హైందవ చక్రవర్తి శివాజీ చత్రపతి మహారాజ్ నూతన విగ్రహ ఆవిష్కరణ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో సమస్త మరాఠా సంఘం పెద్దలు గ్రామస్తులు,మండల బిజెపి నాయకుల సమక్షంలో విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ ధర్మం కోసం పోరాటాలు చేసిన వీరుడని ఎన్నో త్యాగాలు యుద్ధాలు హిందూ ధర్మం కోసం భారతీయ సంస్కృతి కాపాడేందుకు పోరాటాలు చేశారని వారు చేసిన మరిన్ని త్యాగాలను పోరాటాలను తెలియజేశారు.నిర్మల్ జిల్లా మరాఠా సంఘ అధ్యక్షుడు జెకె పటేల్ మాట్లాడుతూ అణువణువు చత్రపతి గుండెల్లో హిందుత్వం ఉండేదని అడుగడుగునా ధర్మ ధ్వజం తను వంత స్వాభిమానం పరాయి పాలకులకు సింహ స్వప్నం కాషాయ ధ్వజాన్ని వీడని వీరుడు అని మహిళలపై అన్యాయం జరిగితే ఎదురు తిరిగిన వీరుడని మరిన్ని చత్రపతి చేసిన సేవలను కొనియాడారు.అలాగే మండల నాయకులు చత్రపతి శివాజీ చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ మండల ఆనందరావు పటేల్ రఘువీర్ పటేల్ బిజెపి నాయకులు మోహన్ పటేల్ మండల అధ్యక్షుడు సాయన్న రాజేష్ బాబు చిన్నారావుమెండే శ్రీధర్ మాజీ ఎంపిపినారాయణ రెడ్డి ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ జిల్లా కార్యదర్శి రమేష్ బిజెపి కార్యకర్తులు నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీజా బాయి 427వ జయంతి



**ప్రజాపక్షం /సిర్పూర్ టి :**జీజా బాయి 427వ జయంతిని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని అరె సంక్షేమ సంఘం అధ్యక్షులు చన్కపూర్ శంకర్, నాయకులు అన్నారు. సిర్పూర్ మండల కేంద్రంలోని అరె కుల సంఘం ఆధ్వర్యంలో జిజా బాయి జయంతి వేడుకలను ఆదివారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌సి దండే విట్టల్ హాజరై జీజా మాత చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్‌సి దండే విఠల్ మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో అరె కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని, అరె కులస్తులకు కమిటీ హాల్ భవనాలు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, అరె కుల సంఘం భవన నిర్మాణానికి 25 లక్ష రూపాయలు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొట్టుపల్లి మోహన్, మాజీ ఎంపిటిసి కిషోర్, శంకర్, అశోకార్యా, గణపతి, రాజు, భగవాన్, రమేష్, శ్యామ్ రావు, నాగేందర్, నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ పౌరుడు హక్కులతో పాటు విధులను నిర్వహించాలి..




**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**ప్రతి పౌరుడు హక్కుల తో పాటు తన విధులను నిర్వర్తించాలని డాక్టర్ అప్పల కావేరి ఫౌండేషన్ కో ఆర్డినేటర్ పోలీస్ భీమేష్ అన్నారు.జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని నిర్మల్ పట్టణంలోని డాక్టర్ కావేరి గ్రంథాలయంలో యువజన దినోత్సవం అని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ దీపక్ రెడ్డి,పాఠకులు మల్లేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**నిర్మల్ పట్టణంలోని స్థానిక మయూరి ఇన్ లో ఆదివారం 200809 అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.15 సంవత్సరాల తర్వాత మిత్రులందరికీ ఒక దగ్గరికి చేరి గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం నిర్వహించారు.విద్యాబుద్ధులు నేర్పిన ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ డాక్టర్లు గా,పోలీసు అధికారులుగా,రాజకీయ నాయకులుగా వివిధ రాంగాల్లో స్థిరపడ్డ వారిని చూసి ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థులు మాట్లాడుతూ 15 సంవత్సరాల తర్వాత మిత్రలందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని,గత జ్ఞాపకాలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని ఆనందం వ్యక్తం చేశారు.

# వెంకటేశ్‌కు సామాజిక సేవ అవార్డు



**ప్రజాపక్షం/లక్షెట్టిపేట్:**మండలంలోని శాంతపూర్ గ్రామానికి చెందిన లింగంపెల్లి వెంకటేశ్‌కు సామాజిక సేవ పురస్కార అవార్డు దక్కింది. ఈ సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సత్యరాజ్ చేతులమీదుగా అవార్డ్ అందుకున్నారు. అనంతరం వెంకటేశ్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి అవార్డు ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, ఇకముందు కూడా సామాజిక సేవలో పాల్గొని సేవ కార్యక్రమలు చేస్తానని, అవార్డు అందించిన క్రీడా శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జన్నారం:**మండల కేంద్రంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, జన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ నారాయణ, వైస్ చైర్మన్ సయ్యద్ పసివుల్లా, దాముక కరుణాకర్, మామిడిపల్లి ఇందయ్య, దుమల్ల రమేష్, సయ్యద్ ఇబ్రహీం, అజ్మీర నందు నాయక్, గాజుల సత్తయ్య, కోల పద్మారావు, ముత్యం రాజన్న, పాదం రాకేష్, అబ్దుల్ ముజ్జు, ఆకుల రాకేష్ గౌడ్, నస్పూరి సత్తయ్య, దుమల్ల ప్రవీణ్, ఉప్పు భూమరెడ్డి, కుంట పోశెట్టి, కంప సుధీర్ కుమార్, ఉర్వేత ధర్ము పటేల్, ఎల్లా నాగేందర్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్:**కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ముగ్గుల పోటీలు ఆకట్టుకున్నాయి. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అందంగా వేసిన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు స్పెషల్ బహుమతులను అందజేయడానికి డిటిడిఒ రమాదేవి, ఎసిడిఒ శకుంతల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మన బాలేష్ గౌడ్, మసాడే చరణ్,హాసద్, ఆత్రం వినోద్, రాపర్తి కార్తిక్, షేక్ కలిమ్, అనుమాండ్ల సాయి, సాయి, నిఖిల్, రగువేర్, రాజేశ్వర్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# రంగవల్లుల పండుగ సంక్రాంతి



**ప్రజాపక్షం/జన్నారం** :రంగవల్లుల పండుగ సంక్రాంతి అని పొనకల్ మేజర్ గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ అన్నారు. ఆదివారం పంచాయితీ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ పాఠశాల ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మహిళలు 100 మంది పాల్గొని రంగు రంగుల ముగ్గులు వేశారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి పొనకల్ మాజీ సర్పంచ్ జక్కు భూమేష్ బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి లావుడియా స్వప్న, ద్వితీయ బహుమతి జునుగురి శ్వేత, తృతీయ బహుమతి బండారు రవళి లు అందుకున్నారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు కస్తూరి సతీష్, జక్కు శ్రీనివాస్, భూతం శ్రీనివాస్, నరేందుల గోపాల్, అరవింద్ ,శ్రీనివాస్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి




**ప్రజాపక్షం/ నస్పూర్** :రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు పంచాయితీ, మున్సిపాలిటీ, కార్పొరేట్ ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా బిసిలు, మున్నూరు కాపులు ఐక్యత చాటి సత్తాచాటాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం పిలుపునిచ్చారు. ఆదివారం నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్‌లో మున్నూరు కాపు సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడుశ్రీపతి సురేష్ అధ్యక్షతన మున్నూరు కాపు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం, సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా స్థాయి మున్నూరు కాపు సంఘం 2025 క్యాలెండర్‌ను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పల్లె భూమేష్, మాజీ మున్సిపల్ చైర్మెన్ తోట శ్రీనివాస్‌లతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో అత్యధికంగా మున్నూరు కాపులున్నారని, బిసిలు రాష్ట్రంలో 56 శాతం ఉండగా అందులో 18 శాతం మున్నూరు కాపులున్నారని, జన గణన ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సీపతి బాపురావు, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరెండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధికార ప్రతినిది భాస్కర్ల రాజేశం, పట్టణ సమన్వయ కమిటి సభ్యులు మైదం రామకృష్ణ, పెంచాల వేణు, గుడాల మల్లేషం, ధర్ని మధూకర్, నాయకులు పడాల రవిందర్, వార్డు కన్వీనర్లు గాండ్ల ఆంజయ్య, పొనగంటి సత్తయ్య, ఆకుల నరేందర్, ఆకుల లక్ష్మ న్, రాళ్లబండి రాజన్న, గుమ్మడి తిరుపతి, అడె మధూకర్, సీపతి సదయ్య, అగ్గ సాగర్, పొగాకు రమేశ్, పెద్దపల్లి రామయ్య, రుకుం తిరుమల్, ఆకుల నరేందర్ పాల్గొన్నారు.

# రెడ్డిపరివార్ సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ నస్పూర్** :రెడ్డి కులస్తుల్లో ఉండే పేదలకు ఆర్థికంగా, విద్యాపరంగా సహాయం అందించాలని రెడ్డి కుల సంఘ నాయకులు ఆకాంక్షించారు. రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్‌ను ఆదివారం సిసిసిలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా నూతన కమిటీని పరిచయం చేశారు. అనంతరం సంఘం నస్పూర్ గౌరవ అధ్యక్షుడు అనుమాండ్ల వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు మోతె రాఘవరెడ్డి, జిల్లా కార్యదర్శి గొట్టం తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం స్థాపించిన నాటి నుంచి అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టిందని ఇదే మాదిరిగా మున్ముందు కొనసాగించాలన్నారు. రెడ్డిలు అంటే ఆర్థికంగా స్థిరపడిన ఉన్నత వర్గమనే భావన సమాజంలో ఉందని, కానీ రెడ్డిల్లోనూ పేదలున్నారని వారిని ఆదుకునేందుకు అందరం కలిసికట్టుగా ఉంటూ సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇటీవల ఏర్పాటైన నస్పూర్ మున్సిపాలిటీ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం కమిటీని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దూదిపాల విజయపాల్ రెడ్డి, గౌరవ సలహాదారులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాకాల మహిపాల్ రెడ్డి, కోశాధికారి చెరుకు చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కెడిక ప్రకాష్ రెడ్డి, పుప్పిరెడ్డి బాపురెడ్డి, కార్యదర్శులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# వర్గీకరణలో నేతకానిలకు ప్రాధాన్యత కల్పించాలి

సాయిని ప్రసాద్ నేత



**ప్రజాపక్షం/జన్నారం:**వర్గీకరణలో నేతకానీలకు ప్రాధా న్యం కల్పించాలని నేతకాని కుల సంఘం నాయకులు సాయిని ప్రసాద్ నేత అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని ఎస్‌పిఎన్ కన్వెన్షన్ సెంటర్‌లో నేతకాని కులసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రాజేశ్వర్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన నేతకానీల మండల స్థాయి సమావేశంలో సాయిని ప్రసాద్ నేత ముఖ్య అతిథిగా పాల్గొని ఎస్‌సి కులాల వర్గీకరణ అంశం పట్ల నేతకానిల అభిప్రాయాన్ని తెలియజేశారు. ఎస్‌సి కులాల వర్గీకరణ అనేది కేవలం రెండు సోదర కులాలకు సంబంధించిన అంశంగా పరిగణించకుండా దానిలో ఉన్న 59 కులాల అభిప్రాయాన్ని, నివేదికలను రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోనికి తీసుకొని ముందుకు సాగాలని డిమాండ్ చేశారు. రానున్న రోజుల్లో నేతకానీల ఆత్మగౌరవ సభను జన్నారం మండల కేంద్రంలో పెద్దఎత్తున ఏర్పాటు చేయనున్నట్లు దానికి కులసంఘపెద్దలు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ వెంకటేష్ నేత, మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య, ఉస్మానియా యూనివర్సిటి ప్రొఫెసర్ జాడి ముసలయ్య, ముడిమడుగుల శంకర్ లు హాజరైతునట్లు తెలిపారు. ఈ సభలో నేతకాని కులస్తులందరూ భాగ్యస్వామ్యమై పెద్దఎత్తున తరలిరావాలని ఆ సభ విజయవంతం చేసేదిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం కుల సంఘ అభివృద్ధిలో భాగంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2025ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేతకాని కులసంఘం రాష్ట్ర నాయకులు ప్రభుదాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్, మండల అధ్యక్షులు లక్ష్మ ణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్, పట్టణ అధ్యక్షులు వసంత్, నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి వినోద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్, సీనియర్ నాయకులు మల్లయ్య, హనుమయ్య, పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/ నస్పూర్:**భారత జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని, ఆయన స్ఫూర్తితో యువత రాణించాలని బిజెపి నస్పూర్ పట్టణ అధ్యక్షులు సత్రం రమేష్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం సిసిసి కార్నర్ లో వివేకానందుని చిత్రపటానికి పూల మాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పిఎం మోదీ ఏడాదికి 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, లక్ష్య సాధనలో అంకితభావంతో మనమందరం ముందడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పబ్బతినేని కమలాకర్ రావు, కేశెట్టి నాగేశ్వరరావు, పోన్నవేని సదయ్య, కుర్ర చక్రవర్తి, కాదస్ భీమయ్య, మద్ది సుమన్, రవణవేణి శ్రీనివాస్, భద్రి శ్రీకాంత్, సత్యనారాయణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**నిర్మల్ టౌన్** :తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో



స్వామి వివేకానంద కవి రచయిత అలిశెట్టి ప్రభాకర్ జన్మదినాన్ని నిర్మల్ పట్టణంలోని విజయ పాథోలాజికల్ ల్యాబ్ లో ఘనంగా జరుపుకున్నారు.అలిశెట్టి ప్రభాకర్ అలవోక పదాలతో కవిత్వం రాసి,సామాన్యుల గుండెల్లో నిలిచారని,ప్రజా చైతన్యం కోసం కవిత్వం రాశారని,అవినీతి దోపిడి దౌర్జన్యాలపై అక్షర పిడిబాకులు దించారని,ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా సాహితీ జీవితం కొనసాగించారని కవులు రచయితలు అని కొనియాడారు.అలిశెట్టి సాహిత్యాన్ని కవులు కళాకారులు రచయితలు ముందు తరాలకు అందించే విధంగా కృషి చేయాలని అన్నారు.స్వామి వివేకానంద తన జీవితాన్ని యువతకు మార్గదర్శకంగా ఉండేటట్టుగా జీవించారని,భారతీయ తాత్విక చింతనను తన ప్రసంగాల ద్వారా ప్రపంచ దేశాలకు తెలియజేశారని,చైతన్యపరిచే సూక్తులు ద్వారా ప్రజల గుండెల్లో నిలిచారని వక్తలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక గౌరవాధ్యక్షుడు డాక్టర్ దామెర రాములు ,సలహా సభ్యులు పత్తి శివప్రసాద్ ఇసి మెంబర్లు కామారవు జగదీశ్వర్ ,సభ్యులు అబ్బటి రాజేశ్వర్ రెడ్డి,మునీంద్ర రాజుపాల్గొన్నారు.

**తలమడుగు:**మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఆదివారం బిజేపీ



యువమోర్చ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ యువమోర్చ మండల అధ్యక్షుడు దాతాజీ కిరణ్ మాట్లాడుతూ భారత జాతిని మేల్కొల్పిన వైతాళికులు హైందవ ధర్మ ఔన్నత్యాన్ని ప్రపంచాగ్రాన నిలిపిన ధార్మికులు స్వామి వివేకానంద అని అన్నారు.కాయం నిండా దేశభక్తిని నింపుకొని,కర్మాచరణమే ధ్యేయంగా నడిచిన చైతన్య శీలి దేశమే దేహంగా జీవించిన మహర్షి తన వాగ్ధాటితో ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకున్న దేవర్షి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి సమస్సుమాంజలులు ఘటిస్తూ..జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోబిజెపి తలమడుగు మండల కిషన్ మోర్చ అధ్యక్షుడు ఆడెపు శ్రీనివాస్,శానం శ్రీనివాస్, పోతుగంటిఆశోక్‌బిజెపినాయకులుదేవాపూర్‌యువకులుపాల్గొన్నారు

**నేరడిగొండ:**నేరడిగొండ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన ఫోటోకు పూలమాలతో ఘనంగా నిర్వహిచారు.అనంతరం మండల కన్వీనర్ సబ్లె సంతోష్ సింగ్ మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని నలుదిశల చాలి చెప్పిన మహానీయుడు స్వామి వివేకానంద అని అన్నారు.ఈ కార్యక్రమంలోమండలఇంచార్జిగుమ్మడిభీంరెడ్డి,భీంరావ్,శ్యాంసుందర్,చందర్ సింగ్,గణేష్,మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.